# COMMUNIST PARTY OF INDIA (MARXIST)

## ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com


ప్రచురణార్థం/ప్రసారార్థం : విజయవాడ,

తేది : 13 ఏప్రిల్, 2022.

## పెంచిన బస్సు ఛార్జీలను వెంటనే ఉపసంహరించుకోవాలి

డీజిల్ సెస్సు పేరుతో ఆర్టీసి బస్సు ఛార్జీలను పెంచి ప్రయాణీకులపై అదనపు భారం మోపడాన్ని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) రాష్ట్ర కమిటీ ఖండిస్తున్నది. పెంచిన బస్సు ఛార్జీలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తున్నది.

డీజిల్ ధరలు పెంచిన కేంద్రంపై పోరాడకుండా ఆ భారాన్ని సామాన్య ప్రజలపై నెట్టడం తగదు. ఇప్పటికే ధరలు పెరిగి పన్నుల భారంతో సతమతమవుతున్న జనానికి ఇది కోలుకోని దెబ్బగా మారుతుంది. ముఖ్యంగా పేద, మధ్యతరగతివారు, నిరుద్యోగులు, విద్యార్థులు బస్సు ప్రయాణాలపై ఎక్కువగా ఆధారపడుతున్నారు.

అందువల్ల పెంచిన బస్సు ఛార్జీలను వెంటనే ఉపసంహరించుకోవాలని సిపిఐ(యం) డిమాండ్ చేస్తున్నది. ఆర్టీసి నష్టాలకు కారణాలను పరిశీలించి ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించాలని కోరుతున్నది.

(వి.శ్రీనివాసరావు)
రాష్ట్ర కార్యదర్శి